# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్1(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పట్టణంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం తెలిపారు. ఉదయం 08:00 గంటలకు సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ రింగ్ సెంటర్ దగ్గర అమరవీరుల స్థూపం దగ్గర ముందుగా నివాళులు అర్పిస్తారు.08:30 నిమిషాలకు సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ జండా ఆవిష్కరణ చేస్తారు.09: 00 గంటలకు ద్వారకాపురి కాలనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో జెండా ఆవిష్కరణ, సాయంత్రం 04:00 గంటలకు బస్టాండ్ రింగ్ సెంటర్ నుండి

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 2 | జూన్ | 2025 ◆ పేజీలు : 5

# జూన్ 2న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సాయంత్రం వేడుకల నిర్వహణ

- **సాయంత్రం నిర్వహించు వేడుకలలో రాజీవ్ యువ వికాసం యూనిట్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ**
- **అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వేడుకల నిర్వహణపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సాయంత్రం 4-00 గంటలకు జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్వహించు వేడుకలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాలోని ప్రతి నియోజక వర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో రాణి ఫంక్షన్ హాల్, వైరా నియోజ కవర్గంలో మధిర రోడ్డులోని కమ్మవారి కళ్యాణ మండపం, మధిర నియోజకవర్గ పరిధిలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మం నియోజకవర్గంలో శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం, పాలేరు నియోజకవర్గం పరిధిలో టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వేడుకలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు.ఆయా నియోజ కవర్గాల్లో సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించి వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారని, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మంజూరు చేసిన స్వయం ఉపాధి యూనిట్ పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేస్తారని అ న్నారు. అ సెంబ్లీ నియోజ క వ ర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

## అమరులు, ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకుందాం – మాజీ ఎంపీ నామ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని

మిగతా 2 లో...

# వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ లో వెంకట్రామిరెడ్డి సేవలు సంతోషకరం..

- **వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్**

**తల్లాడ(వైరా), జూన్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ & వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ బొగ్గుల వెంకటరామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. అభినందన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, గృహ నిర్మాణ సంస్థ యూనియన్ రాష్ట్ర



నాయకులు ఉద్యోగులు రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి పాల్గొని పదవి విరమణ పొందిన బొగ్గుల వెంకటరామిరెడ్డి

మిగతా 2 లో...

# ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు.మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని , తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ



సంతోషాలతో జీవించారన్నారు.పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్

మిగతా 2 లో...

## ఆళ్ల కుటుంబానికి మంత్రి తుమ్మల పరామర్శ



**సత్తుపల్లి జూన్1(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామానికి చెందిన ఆళ్ళ మురహరి రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెం దినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులు అ ర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతా పం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఏఎంసి డైరెక్టర్ కృష్ణ, మాజీ సర్పంచ్ దొడ్డ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

వేంసూర్ రోడ్ లో గల రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేయుచున్నారు. ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాస్ లబ్ధిదారులకు పట్టాలు పంపండి కార్యక్రమం జరుగుతుందని, అదేవిధంగా సత్తుపల్లి కళాకారులచే తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అనుబంధ శాఖలు, అధికారులు, నియోజకవర్గంలో ని 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## వర్క్ ఇన్స్పెక్టర్స్ అసోసియేషన్ లో వెంకట్రామిరెడ్డి సేవలు సంతోషకరం..

(మొదటి పేజీ తరువాయి...)

పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ రాష్ట్ర యూనియన్ నాయకులు మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ లో బొగ్గుల వెంకటరామిరెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ గా అసిస్టెంట్ ఇంజనీర్ గా 41 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి గృహ నిర్మాణ శాఖ యూనియన్ కు పేదలకు సేవలు అందించటం అభినందనీయమని అన్నారు. దాంతోపాటు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వా రవీందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరావు పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయులూరి వెంకటేశ్వర రెడ్డి పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ వెంకట్ రెడ్డి,కంది రవీందర్ రెడ్డి ఆర్ డబ్ల్యూ ఎస్సీ శేఖర్ రెడ్డి యూనియన్ నాయకులు కే వెంకన్న లింగయ్య గౌడ్ భాస్కర్ రెడ్డి ఏపీ యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ కుమార్ రోశయ్య పోతురాజు శ్రీను చౌదరి ఆలీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్ కట్ల రంగారావు శీలం వెంకట నర్సిరెడ్డి లైన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ మురళి కృష్ణ లగడపాటి ప్రభాకర్ కట్టా కృష్ణార్జున రావు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

- దేశీయ వంట నూనెల పంట సాగుకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , పామాయిల్ రైతు సంఘం నాయకులు చింత నిప్ప చలపతిరావు




**వైరా ఆర్సీ ప్రజా జ్యోతి :–** కేంద్ర ప్రభుత్వం ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, దేశీయ వంట నూనెలు పంట సాగుకు అవసరమైన ప్రోత్సాహం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో సంక్రాంతి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన పామాయిల్ సాగు రైతులు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు ముడి వంట నూనెలు దిగుమతి సుంకం 27.5 శాతం, రిఫైనరీ ఆయిల్ పై అని రకాల సుంకాలు కలిపి 37.5 శాతం విధించిన కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ముడి వంట నూనెల పై బేసిక్ దిగుమతి సుంకం 10 శాతం తగ్గింపు చేయడం వల్ల పామాయిల్ సాగు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఇటీవల రెండు వేల రూపాయలు ధర తగ్గింది అని మరో రెండు మూడు వేల రూపాయలు కోత పడే అవకాశం ఉందని అన్నారు,దేశీయ అవసరాలకు అనుగుణంగా పామాయిల్ తోపాటు, సన్ ఫ్లవర్, సోయాబీన్, గ్రౌండ్ నాట్ సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి అని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం లో రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణం లో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు పై ఎగుమతి, దిగుమతి సుంకం ప్రభావం చూపుతోంది అని తెలంగాణ ప్రభుత్వం పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు ధర పడిపోకుండా అని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు, పామాయిల్ టన్ను మద్దతు ధర ఇరవై వేల రూపాయలు తక్కువ కాకుండా ప్రభుత్వం నిర్ణయం చేయాలి అని అన్నారు. సమావేశంలో తెలంగాణ పామాయిల్ సాగు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, గోపవరం సొసైటి డెరైక్టర్ సంక్రాంతి నర్సయ్య, నామా శ్రీనివాసరావు, వడ్ల మూడి మధు,యనమద్ది రామకృష్ణ,, తోట నాగేశ్వరరావు, మాడపాటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.నేరాలను అరికట్టేందుకు,ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు గాను పలు ఫ్లైఓవర్స్,అండర్ పాసులు నిర్మించారని తెలిపారు.కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం,శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, అమెజాన్, గూగుల్,మైక్రోసాఫ్ట్, ఆపిల్,ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని, వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.మహానేత కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తి గావించి సుమారు 2,45,000 ఎకరాలకు సాగునీళ్లను సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా, అన్నపూర్ణగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ఇక సంక్షేమం విషయానికొస్తే, కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అన్ని వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించేందుకు 1104 గురుకులాలను నడిపించిన గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ అని పేర్కొన్నారు.విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. వృద్ధాప్య, వితంతు, గీత, నేత, బీడీ కార్మికులు, వికలాంగులకు పింఛన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలు తెచ్చి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.1,00,116 ఉచితంగా అందించారన్నారు.మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాలు,అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇదంతా కూడా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు,సుదీర్ఘ రాజకీయ,పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు,దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని నామ చెప్పారు. తాను 15వ లోక్ సభలో పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని, దానికి అనుకూలంగా తానే మొట్ట మొదటి ఓటు వేశానని నామ వివరించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్ల పెంపు, కేసీఆర్ కిట్టు, కంటి వెలుగు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారని నామ పేర్కొన్నారు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమా లు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ సమాజంలో ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ, అభివృద్ధికి దోహదపడే విధంగా కేసీఆర్ పాలన సాగిందని తన ప్రకటనలో నామ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు, బస్తీ దవాఖానాలు, ఆర్ టీసీ ద్వారా మెరుగైన రవాణా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రస్థానానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాంది పలికిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాక, అమరుల త్యాగాల గొప్పతనాన్ని స్మరించుకునే పర్వదినంగా, ఉద్యమ సంకల్పాన్ని నిలబెట్టే స్ఫూర్తిదాయక రోజుగా జరుపుకోవాలని మాజీ ఎంపీ నామ బీఆర్ఎస్ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. యువత ఈ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పాలకులు బాధ్యతగా పని చేయాలని సూచించారు.

# సింగరేణి సీ.ఎం.డి ఎస్సీ , ఎస్టి,బీసీ సంక్షేమ, సంఘాలతో సమీక్ష



**సత్తుపల్లి జూన్1(ప్రజా జ్యోతి) :** సింగరేణి 11 ఏరియాల ఎస్సీ ఎస్టీ,బీసీ సంక్షేమ సంఘాలతో సింగరేణి సి అండ్ ఎం.డి బలరాం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంట్రాక్టివ్ మీటింగ్ ఆదివారం నిర్వహించారు. సత్తుపల్లి నుండి ఏరియా బీసీ కమిటీ నాయకులు , లైజనింగ్ ఆఫీసర్,వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు గురించి నిర్వహించిన టువంటి ఇంట్రాక్టివ్ వీడియో కాన్ఫరెన్స్ లో సి ఎం డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడ కోసం మరియు సంస్థ స్థితిగతుల కోసం మాట్లాడారు. సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందని తెలియజేశారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు కార్మికులందరూ సమిష్టి కృషితో పని చేయాలని సూచించారు. అదేవిధంగా సింగరేణిలో వివిధ డిపార్ట్మెంట్లో ఉన్న అధికారులు సింగరేణి ప్రస్తుత పరిస్థితుల గురించి వివరించారు.ఈ ఇంటరాక్టివ్ వీడియో కాన్ఫరెన్స్ లో సత్తుపల్లి నుండి బీసీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మాట్లాడుతూ సత్తుపల్లి , కొత్తగూడెం ఏరియా ప్రస్తుత పరిస్థితుల గురించి వివరించారు.ఏరియాలో అధికారులు,ఉద్యోగులు సమిష్టి కృషితో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధిలో తోడ్పడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు , ఏరియా బిసి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ , ధార భీమయ్య,తీగల క్రాంతి కుమార్,సూర్య ప్రకాష్, భానోత్ అశోక్,మోహన్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా మధుబాబు



**సత్తుపల్లి జూన్1(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాలకు, బాధితుల కుటుంబాలకు అండగా ఉంటూ ఎన్నో సేవలు చేస్తూ, ఆపదలో నేను ఉన్నాను ఆధైర్య పడకండి,అండగా ఉంటాను అనే నినాదం తో బాధితుల కుటుంబాలకు అనేక సహాయ సహకారాలు అందిస్తున్నారు. జలగం నగర్ 1 లో చల్లా లక్ష్మి అనారోగ్యంగా గత కొద్ది రోజుల క్రితం మృతి చెందినారు. అదేవిధంగా జలగం నగర్ 2 లో మడకం లక్ష్మయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినారు. వీరు ఇరువురు నిరుపేదల కావడంతో వారి దశదిన కర్మలు చేయటానికి కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించక పోవడంతో, దాసరి మధుమోహన్ రెడ్డి వారికి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీలు బియ్యం పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గంగారం చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి సహాయం చేయాలన్న ముందు ఉంటానని హామీ ఇవ్వడంతో పాటు,అమలు చేయగా పలువురు అభినందిస్తున్నారు.

## ఖమ్మం మాత మేరీ మాత ఊరేగింపు

- అద్భుతాల మాత వరాల మాత మేరీ మాత
- మేరీ మాత ఊరేగింపు యాత్ర



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వైరా రోడ్ లోని ఆర్.సి.యం చర్చ్ లో ఖమ్మం మేరీ మాత వేడుకలు ఘనంగా జరిగాయి. మేరీ మాత మహోత్సవ యాత్రను ఖమ్మం మేత్రాసన పీఠాధిపతులు మహా. ఘన. డా. శ్రీ సగిలి ప్రకాష్ మేరీ మాత స్వరూపానికి పూలదండ వేసి ప్రారంభించారు. తదనంతరం స్వరూపాన్ని చర్చి నుండి కావేరి హోటల్ మీదుగా జడ్పీ సెంటర్ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. మేరీ మాత ఊరేగింపు సమయంలో మహా ఘనత డాక్టర్ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ మేరీమాత స్వరూపాన్ని భుజాలపై మోయటం పలువురుని ఆకర్షించింది. ఈ ఊరేగింపులో కతోలిక విశ్వాసులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు యాత్రలో పాల్గొన్నారు. మేరీమాత స్వరూపం ఊరేగింపు అనంతరం గురువులు తో కలసి సమిష్టి దివ్య బలి పూజను సమర్పించాన మహా ఘనత డాక్టర్ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్. మహా ఘనత డాక్టర్ శ్రీ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ఖమ్మం మేరీ మాత అద్భుతాలు మాత, వరాల మాత, కోరికల తీర్చే మాత మేరీ మాత. అని కొనియాడారు. భక్తులు కోరిన కోరికలను తీర్చడానికి తన కుమారుడికి ఎల్లవేళలా వివరిస్తుందని కనుక మేరీమాతను భక్తుశ్రద్ధలతో పూజించి ఆమె దీవెనలు పొందుతూ ఉండాలని భక్తులకు సందేశం ఇచ్చారు. అనంతరం మేరీమాత పండుగ సందర్భంగా డాన్సులు, పాటలు పోటీలు జరిపారు, ఇందులో గెలుపొందిన వారికి మహా ఘనత శ్రీ శ్రీ డాక్టర్ సగిలి ప్రకాష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కతోలిక విశ్వాసులు, సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## తెలంగాణ ఏర్పడ్డ లక్ష్యాన్ని చేరుకోకపోగా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన పాలకులు

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమై 11 సంవత్సరాలు పూర్తయింది ఇప్పటిదాకా పరిపాలించిన పాలకులందరూ రాష్ట్రాన్ని ప్రజల ఆకాంక్షలను తగ్గ అభివృద్ధి జరపకపోగా రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవేదన వెలబుచ్చారు ఆదివారనాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుమ్మడి నరసయ్య పాల్గొని ప్రసంగిస్తూ నీళ్లు నిధులు నియామకాల కోసం అనేక దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలుపోరాడి ప్రత్యేక తెలంగాణ సాధిస్తే ఈ 11 ఏళ్లుగా పాలిస్తున్న పాలకులు ప్రజల ఆకాంక్షల అనుగుణమైన అభివృద్ధి చేయలేదన్నారు. ఏ లక్ష్యసాధన కోసం ప్రజల నడిచారు ఆ లక్ష్యాన్ని సాధించకపోగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాలా తీయించారని ఆయన అన్నారు ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ఈ రాష్ట్ర ఆర్థిక వనరులన్నీ రాష్ట్రానికే వాడుకునే సౌకర్యం ఉంటుందని సంతోషపడ్డ ప్రజలకి ఆ ఫలితం దక్కలేదన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 75 వేల కోట్లతో అప్పుతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం ఈరోజు ఆరు లక్షల 70 వేల కోట్లకు చేరుకుందని ఇన్ని లక్షల కోట్లు అప్పు చేసిన ఏ సమగ్రమైన సంపూర్ణమైన అభివృద్ధిని ఏ రంగంలో సాధించకపోవడం విషాదం ఆయన అన్నారు.తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో దశ సస్యశ్యామల సామాజిక తెలంగాణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధం కావాలని అమరుల ఆకాంక్షల నెరవేర్చేందుకు యువతరం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు నీళ్లు నిధులు నియామకాల సంపూర్ణమైన సమగ్రమైన అభివృద్ధి సౌకర్యాలు గాని కల్పించడంలో పాలకులు ఫెయిల్ అయ్యారని ఆయన అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలకి ఇస్తామన్న హామీలు ప్రకటన తప్ప ఆచరణలో శూన్యంగా ఉందని ఆయన అన్నారు టిఆర్ఎస్ కాంగ్రెస్ ఫెయిల్యూర్లపై ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు శిరోమణి మంగతాయి శోభ కే శ్రీను ఆజాద్ రాకేష్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా,సాయి ప్రభాత్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబం అయిన భూక్యా.రాము(లేటు) & అనూష ల కుమార్తె భూక్యా.రాజేశ్వరి(10) ఇటీవల రోడ్ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు అయి కాలు మూడు చోట్ల ఫ్రాక్చర్ అయి కాలు కి రాడ్ వేయగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక నాయకులు బానోత్.కిషోర్,బానోత్.హరినాథ్,పూల్ చంద్ ల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందించారు.వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్యెం.శేష్ రెడ్డి,సంతోష్ కుమార్, రూప్ సింగ్,మోహన్,నవీన్ పాల్గొన్నరు.

## గోవిందాపురం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ఉమ్మినేని బాబు ఎన్నిక

**బోనకల్,జూన్1(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని గోవిందపురం ఎల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా ఉమ్మినేని బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉప కార్యదర్శిగా ధరంపురి పుల్లయ్య, జనరల్ సెక్రెటరీగా ఏసుపోగు బాలకృష్ణ, కోశాధికారి కాకనబోయిన సుబ్బారావు, ఎస్.కె నాగుల్ మీరా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ కోటేశ్వర , మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, ఎస్ఎస్సిఎల్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్,కళ్యాణపు నాగేశ్వరరావు, బ్రహ్మం,లక్ష్మీనారాయణ,స్వామి దాసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను సన్మానించిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు




**తల్లాడ(వైరా), జూన్ 1 (ప్రజా జ్యోతి ):** వైరా మండలం కొండకుడెమ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు 23 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటం పట్ల వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్య మని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపా యలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షే మ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్య క్ర మంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సేలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పమ్మి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వనేని అశోక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వసంత కరుణ అచ్చాలు దారెల్లి అశోక్ నూకల రామారావు దారా జాకో బ్ రామకృష్ణ కష్టాల రజిని గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువ సైకిల్ యాత్రకు స్వాగతం పలికిన తల్లాడ సీపీఎం పార్టీ నాయకులు

- మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి





**తల్లాడ, జూన్ 1 (ప్రజా జ్యోతి) :**నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలు, గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, వారిలో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ సైకిల్ యాత్ర ఆదివారం తల్లాడకు చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఆధ్వర్యంలో సిపిఎం, డివైఎఫ్ఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తల్లాడలోని డివైఎఫ్ఐ స్తూపం వద్ద జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, యాత్ర టీం మేనేజర్ సత్తెనపల్లి నరేష్ యాత్ర ప్రతినిధులకు వారు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఎర్రుపాలెం మండలం నుండి తల్లాడ వరకు సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అనంతరం తల్లాడ, అన్నారుగూడెం, నరసరావుపేట మీదుగా ఏన్కూరు మండలానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య, జోనబోయిన సైదులు, చల్లా నాగేశ్వరావు, సూదా హనుమంతురావు, నారాయణరెడ్డి, భూమా శీను, గుంటుపల్లి వెంకటయ్య, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదవ్,కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ అమలు చేయాలి

- సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి
- జీఎంపిఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య



**బోనకల్, జూన్ 01,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం యాదవ్, కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడుత గొర్రెల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామిని అమలు చేయాలని, గొర్ల కాపర్ల గ్రామీణసహకార సంఘాలకు ఎన్నికలు పాత పద్ధతిలోని పశు సమర్ధక శాఖ ద్వారానే ఎన్నికలు జరపాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక బోనకల్లు లో గొర్రెల,మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీ సమావేశం పిక్కెల సీతారాములు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య హాజరై మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం యాదవ్ , కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో యాదవ్ , కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు.అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదని, రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయన్నారు. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని, రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదని, రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని, మహబూబ్ నగర్ లో ఉన్న దక్కని జాతి గొర్రెల పరిశోధన కేంద్రం భూములు ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ దాన్ని మూసివేసే కుట్రలు చేస్తున్నారని, యాదవ్, కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించలేదని, ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరికి కలిసే అవకాశం ఇవ్వటం లేదని, శాఖకు శాశ్వత డైరెక్టర్ ని, ఇతర అధికారులను నియమించడంలేదని, సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సంఘం జిల్లా అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండవ విడుత గొర్రెల పంపిణీ చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని,సబ్సిడీ మీద జీవాలకు దాణా సరఫరా చేయాలి, తగినన్ని నిధులు కేటాయించి అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ మూడు నెలలకోసారి నట్టల నివారణ మందులు తాగించాలని, అన్ని రకాల మందులు, వాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని, పశువైద్యశాలల పని వేళలు ఉదయం 7గంలనుండి ప్రారంభించేలా మార్పులు చేయాలని, 50సంలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5,000/-ల పింఛన్ ఇవ్వాలని, వివిధ ప్రమాదాలలో చనిపోతున్న గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్రేషియో చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వ ఎన్.ఎల్. ఎం. పథకంలో గొల్ల,కురుమ యువతకు 50శాతం రిజర్వేషన్తో గొర్రెల ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని, పాలమూరు గొర్రెల పరిశోధనా కేంద్రానికి 200 ఎకరాల స్థలం కేటాయించి అభివృద్ధి చేయాని, పాలన సమయం ముగిసిన సొసైటీలకు అన్నింటికి వెంటనే పశు సంవర్ధక శాఖ ఆధీనంలోనే ఎన్నికలు నిర్వహిచాలని, కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లు విడదీసి రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాని,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగళ్ల(సంతల)ను గొర్రెల పెంపకందార్ల సొసైటీలకు కేటాయించాలని తదితర డిమాండ్ల పై భవిష్యత్తులో ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు పిక్కెల సీతారాములు, జోనీబోయిన గురవ య్య, మందా వీరభద్రం, పుచ్చకాయల వలరాజు, గంగదేవుల నరసింహ, ఎర్రబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల టౌన్ కార్యదర్శి గా మారిశెట్టి వేంకటేశ్వరరావు

**నేలకొండపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి :**భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) నేలకొండపల్లి మండల టౌన్ కార్యదర్శి గా మారిశెట్టి వేంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రము లోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద టౌన్ శాఖ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సీపీఐ టౌన్ కార్యదర్శి గా మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి గా కాశబోయిన అయోధ్య, షేక్ అబ్దుల్ సలాం ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శాఖ లో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు మాట్లాడారు....... పార్టీ పునాదులు ప్రజా పోరాటాల పై ఆధారపడి ఉంటాయి అని తెలిపారు. ప్రజాసమస్యలపై జనాన్ని సమీకరించి నిరంతరం పోరాటాలు చేయాలని సూచించారు. పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని తెలిపారు.సమరశీల ఉద్యమాలకు సిద్ధంగా ఉండి ప్రజాభిమానం చూర గొనలని పేర్కొన్నారు. సీపీఐ తో పాటు ప్రజాసంఘాల నిర్మాణం పటిష్టం చేయాలన్నారు. గ్రామ శాఖ లు, పట్టణ, మండల కమిటీ లు బలంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో చేన్నబోయిన మల్లయ్య, ఎచ్చెర్ల గౌరి శంకర్, తమ్మిశెట్టి మమతా, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ మార్పు కోసం రోజుకో ప్రణాళిక కమిషనర్ నరసింహ

- 100 రోజుల ప్రణాళికతో సత్తుపల్లి మున్సిపాలిటీ.



**సత్తుపల్లి జూన్1(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని మున్సిపల్ ప్రాంతాల నివాస యోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ అనుకూలత, నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన,ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనే సామర్థ్యం కలిగిన పట్టణ ప్రాంతాలను నిర్మించే దిశగా సోమవారం నుండి సెప్టెంబర్ 10వ తారీఖు పదో తారీకు వరకు 100 రోజుల కార్యచరణ ప్రణాళిక రూపొందించడం ద్వారా, రోజుకో చర్య చేస్తూ మార్పు తీసుకురావాలని,ఆదేశాల మేరకు ఈ ప్రణాళికను చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆదివారం తెలియజేశారు. ప్రతిరోజు ఒక చర్య, ఒక మార్పు అనే నినాదం తోటి 100 రోజులు ప్రణాళిక లో భాగంగా ప్రతిజ్ఞతో మొదలై స్పెషల్ డ్రైవ్, ర్యాలీలు,ఇంటింటికి సర్వే, పారిశుధ్యం పై అవగాహన,నీటి కాలువలు తొలగించడం, నీరు నిలిచిపో కుండా నిరోధించడం,గృహస్థాయి వ్యర్థాల విభజన,కంపోస్టింగ్ ఆడిటింగ్, కమ్యూనిటీ చేరుకోవడం, మున్సిపాలిటీలోని అంచనా వేయబడని,అంచనా వేయబడిన ఆస్తులను గుర్తించి భవన సర్వే నిర్వహించాలని,వాటిని పన్నుపరిధిలోకి తీసుకురావాలన, క్లోరినేషన్ ఆయిల్ బాల్స్,నీటి నాణ్యత, దోమల నియంత్రణ గంబోసియ చేపలు విడుదల, వనమహోత్సవం, అవెన్యూ ప్లాంటేషన్, శ్రమదానం కనీసం ఒక జంక్షన్ పార్కు ప్రారంభోత్సవ,అభివృద్ధి, కళాజాత కార్యక్రమాలను,కళా ప్రదర్శనలు,పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరాలు, మొదలగు అంశాలను ఈ 100 రోజులు కార్యక్రమంలో పూర్తి చేసి సత్తుపల్లి మున్సిపాలిటీను అభివృద్ధి పథంలో ముందు ఉంచేందుకు మున్సి పల్ సిబ్బంది,వార్డు ఆఫీసర్లు ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని ఆయన తెలియజేశారు.

## యాదవ విద్యార్థులు పట్టుదలతో చదివి

# ఉన్నత స్థానాలు అధిరోహించాలి..




- **కూరాకుల నాగభూషణం యాదవ్..**

**తల్లాడ, జూన్ 1 (ప్రజా జ్యోతి ):** శ్రీకృష్ణ యాదవ సేవా సమితి గుంటూరు వారి ఆధ్వర్యంలో గుంటూరులోని వివాహ కన్వెన్షన్ హాల్లో 10వ తరగతిలో 470 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసేందుకు మరియు భవిష్యత్తులో వారు మంచి కోర్సులు తీసుకొని ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు కెరియర్ గైడెన్స్ సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ యాదవ మహాస భ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూష ణం యాదవ్, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి యాదవ్, సిపిఐ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ యాదవ్, ఆంధ్రప్రదేశ్ టూరిజం బోర్డ్ చైర్మన్ బాలాజీ యాదవ్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్యాంప్రసాద్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై యాదవ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాల అధిరోహించి అన్ని స్థానాల్లో యాదవులు ఉండే విధంగా అభివృద్ధి కావాలని పేర్కొన్నారు. అనంతరం ఒక్కో విద్యార్థిని అభినం దిస్తూ నగదు బహుమతి కూడా అం దించారు. తెలం గాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్య క్షుడు కోడి లింగయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబోయిన గో వింద రా వు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ భారీ మల్సూర్ యాదవ్, సీనియర్ నాయకులు పుచ్చకాయల కృష్ణ యాద వ్, పొదిల తిరుపతిరావు , జంగాల రఘురాం ఖమ్మం నుండి పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా చేపట్టాలి

- **కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు**



**నేలకొండపల్లి, జూన్ 1 ప్రజా జ్యోతి :**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా చేపట్టాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడా రు...మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో పాలేరు లో మంజూరైన ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులు ఎవరి మాట వినవద్దని ఆయన సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయం ఇంచార్జీ దయాకర్ రెడ్డి  సూచనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కొంత మంది ఇళ్ల నిర్మాణం కు సంబంధించి సుతారీ మేస్త్రీలను, ఇతరత్రా వాట" కూడ " వారే మాట్లాడి లబ్దిదారులను ఇబ్బంది పెడుతున్నారని తెలు స్తుందని అన్నారు. అలా చేయటం వలన లబ్దిదారులకు ఆర్థిక భారం పడు తుందని అన్నారు. ప్రతి పక్షాలకు అవకాశం ఇవ్వకుండా ఇళ్ల నిర్మాణాలు పారదర్శకంగా ఉండేలా చూడాలని అన్నారు. ఎవరైనా అలా ఒత్తిడి చేస్తే మంత్రి క్యాంపు కార్యాలయం లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి  ప్రత్యేక దృష్టి తో రాష్ట్రంలోనే పాలేరు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంతో యువత కు అండగా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి పై సోషల్ మీడియాలో ఆసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచా రం చేస్తు సహించేది లేదని హెచ్చరించారు.